నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
ఆదివారం | 8 ఫిబ్రవరి 2026 | పేజీలు 8




వివాదాల్లేని హక్కులు
కల్పనే ప్రభుత్వ లక్ష్యం

12 లో...




సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

## హోంమంత్రి అనితను కలిసిన వెంగయ్య



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళగిరి తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ పోలింగ్ కేంద్రాల టిడిపి పరిశీలకుల వర్క్ షాప్ సందర్భంగా రాష్ట్రహోంశాఖ మంత్రి వంగలపూడి అనితను రాష్ట్రప్రభుత్వ కనిసవేత నాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని క్షేత్రస్థాయిలో టిడిపిని మరింత బలోపేతం చేయడానికి చేస్తున్న కృషిని హోంమంత్రికి వెంగయ్య వివరించారు. ఈసందర్భంగా కూటమి ప్రభుత్వ సుపరిపాలన అదేవిధంగా టిడిపి అభివృద్ధికి చేస్తున్న కృషిపట్ల వెంగయ్యను హోంమంత్రి అనిత అభినందించారు.

## నేడు సాయిబాబా సత్సంగ వార్షికోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో 8వ తేదీ ఆదివారం శ్రీ సాయి బాబా సత్సంగా 21వ వార్షికోత్సవం అంగరంగ వైభవముగ నిర్వహించన న్నారు. చీమకుర్తి పట్టణంలోని ఎమ్మెస్సార్ కళాశాల దగ్గర ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సాయిబాబా సత్సంగ్ కేంద్రం నందు నిత్య ప్రార్థన, పారాయణ, సాయిబాబా నామాలాపన, సాయిబాబా నామం, పూజ్యశ్రీ బాబూజీ ఆడియో, వీడియోల దృశ్యమాలికలు, సాయి బాబాజీ గ్రామోత్సవం, శరత్ చంద్రికలు, భక్తుల అనుభవాలు, శ్రీ బాబూజీ దర్శనం (వీడియో), హారతి,అన్న ప్రసాద్ వినియోగం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై సాయిబాబా సత్సంగ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయవాలని నిర్వాహకులు ఎం.ఎస్. ఆర్.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వి.వి.శివారెడ్డి కోరారు.

## త్రో బాల్ టీంను అభినందించిన డిఈఓ



దర్శి మేజర్‌న్యూస్. రాష్ట్రస్థాయిలో జరిగే త్రోబాల్ పోటీలకు ఎంపికైన దర్శి మండల త్రోబాల్ టీం సభ్యులను జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక అభినందించారు. ఫిబ్రవరి 8 9వ తేదీలలో మంగళగిరి లో రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు జరగనున్నాయి. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాతో పాటు మండలానికి కూడా మంచి పేరు తీసుకురావాలని డిఇఓ ఆకాంక్షించారు. త్రోబాల్ టీం కెప్టెన్ ప్రవంతి హెచ్ఎం సునీత అరుణ శివపార్వతి క్షమానాగలక్ష్మి ప్రమీల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ చైర్స్ బహూకరణ



జరుగుమల్లి మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరు పాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి అనురాధ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ చైర్స్ బహుకరణ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా బోధినత్య ఎంప్లాయిస్ అసోసియేషన్ మెడ బలిమి చలపతి హైకోర్టు లాయర్ స్టాండింగ్ కౌన్సిలర్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పిలుపునిచ్చారన్నారు మేళం వెంకట్రావు సామాజిక కార్యకర్త మందిరాల మధుబాబు కృష్ణ చైతన్య ప్రతాప్ 40మంది పదో తేదీ విద్యార్థులకు చైర్స్ పార్ట్స్ బహుకరణ చేయటం జరిగిందన్నారు దాతలు అందరూ మాట్లాడుతూ ఈ మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడ బలిమి కోటేశ్వరమ్మ ఉప సర్పంచ్ నలదల రామారావు దాసరి వీరనారాయణ ఉపాధ్యాయులు ధారా బాబూరావు కృష్ణ చైతన్య ప్రతాప్ టి రమణయ్య పాల్గొన్నారు దాతలకు సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ చేపట్టారు

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు ప్రబల కుండా ప్రజలు ఆరోగ్య వంతంగా ఉంటారని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణకు ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు సరఫరా చేసిన 46 రిక్షాలను ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్త సంపద కేంద్రాలకు తరలించాల న్నారు. అనంతరం డిగ్రీ కళాశాల సమీపంలో మినీస్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిదంతులూరి ప్రకాశం, ఎంపిడిఓ అబ్దుల్‌ఖాదర్, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, నాయకులు పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, అచ్చాల రవి, బుల్లా బాలబాబు, నీలిశెట్టి అంజినాయుడు, తదితరులు ఉన్నారు.

# రెండో రోజు ఉత్సాహంగా క్విస్ ఫెస్ట్

వందలాదిగా తరలివచ్చిన విద్యార్థులు
థీమ్ ఎక్స్‌పో, ప్రాజెక్ట్ ఎక్స్‌పోకు భారీ స్పందన
జాతీయ స్థాయి యూనివర్సిటీల నుంచి విద్యార్థులు రాక






ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి క్విస్ ఫెస్ట్ 2026 రెండో రోజూ ఉత్సాహంగా సాగింది. వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన విద్యార్థులు, క్విస్ విద్యార్థులతో కళాశాల ప్రాంగణం కళకళాడింది. థీమ్ ఎక్స్‌పో, ప్రాజెక్ట్ ఎక్స్ పో, టెక్ ఫన్ ఈవెంట్స్, క్విజ్ తదితర పోటీలకు విద్యార్థుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. టెక్ ఫన్ - 59 బ్యాచ్‌లు, థీమ్ ఎక్స్ పో - 53 బ్యాచ్‌లు, గ్రూప్ డిస్కషన్ - 36 మంది విద్యార్థులు, ప్రాజెక్ట్ ఎక్స్ పో - 103 బ్యాచ్‌లు, పోస్టర్ ప్రజంటేషన్ - 81 బ్యాచ్‌లు, పేపర్ ప్రజంటేషన్ -107 బ్యాచ్‌లు, క్విజ్ -32 బ్యాచ్‌లు పాల్గొన్నట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియజేశారు. ఫొటో కంటెస్ట్, డ్రాయింగ్, పెయింటింగ్ కాంపిటీషన్లకు సైతం అద్భుతమైన స్పందన వచ్చింది. ఇక నేడు ఆదివారం సింగర్ రమ్య బెహరాతో గ్రాండ్ మ్యూజికల్ నైట్ నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ సమీర్ కుమార్, కో - కన్వీనర్ డాక్టర్ గమిడి లక్ష్మీ వర ప్రసాద్, డాక్టర్ అరుణ్ నంబి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం, మన ఊరి బడిని కాపాడుకుందాం నినాదంతో యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న బృహత్తర కార్యక్రమం వాల్ పోస్టర్లను మండల విద్యాశాఖ అధికారులు డివిఎల్ నరసింహారావు, కే శివాజీలు ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక ఎం ఆర్ సి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం, ప్రత్యేక క్యాంపియన్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు టి రోజారావు,చలువాది శ్రీనివాసరావు కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు వై ఉమాదేవి, యుటిఎఫ్ నాయకులు నాగార్జున, ఎస్.కె సిలార్, పి బ్రహ్మయ్య, పల్లెల రమేష్,పర్వతం భాస్కర్, పుత్తూరు రమేష్, ఏడుకొండలు, పీరు సాహెబ్, ముప్పూరి వెంకటేశ్వర్లు, ఎస్.కె అక్బర్, పాపారావు, చల్లా పద్మావతి, మాధురి, విజయలక్ష్మి, తుమ్మ శ్రీదేవి, ప్రసాదు, మాలకొండయ్య పాల్గొన్నారు.

## విద్యాంజలి 2.0 శిక్షణ



జరుగు మల్లి మేజర్ న్యూస్ మండలం కేంద్రమైన జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అన్ని పాఠశాల ప్రధానోపాధ్యా యులకు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ లకు మరియు ఎన్జీవో సభ్యులకు విద్యాంజలి 2.0 కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం చేపట్టినట్టు కోర్స్ డైరెక్టర్ బత్తుల నాగేంద్ర వదన్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రత మరియు కిచెన్స్ గార్డెన్ ఏర్పాటుకు సంబంధించి దాతలు మరియు పూర్వ విద్యార్థుల సహాయ సహకారంతో ఏర్పాటు చేసుకోవాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. డిజిటల్ సాధారణమైన స్మార్ట్ టీవీల ప్రజల భాగస్వామ్యం చేయాలని ఆ ప్రక్రియ విద్యాంజలి 2.0 ద్వారా మాత్రమే సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. తద్వారా పాఠశాలలో సమాజం యొక్క భాగస్వామ్యం అవశ్యకమని ప్రసంగించడం జరిగిందన్నారు సురేంద్రబాబు స్కూల్ రిజిస్ట్రేషన్ విధానం ఎన్జీవోలు రిజిస్ట్రేషన్ మరియు విద్యాంజలి 2.0 అవశ్యకతను ఈ శిక్షణలో వివరించడం జరిగిందన్నారు.

## భక్తిశ్రద్ధలతో వేణుగోపాలస్వామికి పూజలు



ఒంగోలు కల్చరల్ ఫిబ్రవరి7మేజర్‌న్యూస్: ఒంగోలుగాంధీ రోడ్డు దక్షిణం బజారు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ పూజారి భాగవతుల శ్రీనివాస చార్యులు ఆధ్వర్యంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ ఉత్సవంలో స్థానిక భక్తులు దంపతులుగా పాల్గొన్నారు. ఈ కళ్యాణోత్సవం లో భక్తులు పాల్గొని స్వామి తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవానికి తిలకించిన భక్తులకు మరియు పట్టణ ప్రజలందరికీ స్వామివారి కృపా కటాక్షాలు ఉండాలని ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వీఆర్వోకు గాయాలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన కటారు మునులయ్య బల్లికురవ మండలం నక్క బక్కలపాడు లో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్నారు. వీఆర్వోగా విధులు ముగించుకొని స్వగ్రామం కుందుర్రు వస్తుండగా కొమ్మలపాడు మక్కెనవారిపాలెం గ్రామాల మధ్య కోళ్ల ఫారం వద్ద ఫోర్ వీల్ ఆటో ఢీకొని కాలికి తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు చికిత్స నిమిత్తం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు.



# మహాశివరాత్రి ఉత్సవాలు పటిష్టంగా చేపట్టాలి: జేసి

త్రిపురాంతకం, మేజర్ న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలో స్వయంభూగా వెలసిన శ్రీ త్రిపురాంబా సమేత త్రిపురాంతకేశ్వరస్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలను మహోన్నతంగా చేసేందుకు శనివారం శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా త్రిపురాంతకం లో ప్రసిద్ధి చెందిన ఏకైక శివాలయం అని ఈ క్షేత్రానికి వచ్చి స్వామివారిని దర్శించే భక్తులకు బుద్ధులు ఎలాంటి అసౌకర్యం లేకుండా రాకపోకల్లో కూడా ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పోలీసు అధికారులతో మాట్లాడి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సూచనలు ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికులను అవసరమైన మేరకు నియమించి



ఎక్కడా కూడా అపరిశుభ్రత లేకుండా బ్లీచింగ్ సున్నం కలిపి సేనిటేషన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. శివరాత్రి మహోత్సవానికి విద్యుత్తు సరఫరా అంతరాయం లేకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలో ఆశాఖ అధికారులను ప్రశ్నించి ఎక్కడెక్కడ అదనంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కొత్త లైన్ లాగి విద్యుత్ నిరంతరాయంగా సరఫరా అయ్యే విధంగా విద్యుత్ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు కూడా ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఎక్కడెక్కడ శాఖా పరంగా నీటి ట్యాంకులతో ఉండాలో శాఖ అధికారులు అడిగి తెలుసుకుని వారికి కూడా సూచనలు ఇచ్చారు. మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంగా కలసికట్టుగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు ఈ సమావేశంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ మార్కాపురం ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అస్సాన్ ఎస్ ఐ శివ బసవరాజ్ తాసిల్దార్ విజయభాస్కర్ ఎంపీడీవో రాజ్ కుమార్ ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటలక్ష్మి విద్యాశాఖ ఎంఈఓ తులసి మల్లికార్జున నాయక్ రాజశేఖర్ రెడ్డి మీరుతోపాటు అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మేదరమెట్ల శంకరారెడ్డికి మాగుంట నివాళి

ఒంగోలు, మేజర్న్యూస్: ఇటీవల మృతిచెందిన మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ మేదరమెట్ల శంకరారెడ్డి కి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఘన నివాళి అర్పించారు. శనివారం ఒంగోలు వచ్చిన ఆయన వారి నివాసానికి వెళ్లి శంకరారెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబసభ్యులను కలిసి పరామర్శిం చారు. మాగుంట వెంట బెజవాడ సురేష్ రెడ్డి, ఆళ్ళ శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య నిర్వాహణ పరిశీలన



సిఎస్ పురం,మేజర్ న్యూస్,,రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధన లక్ష్యానికి అనుగుణంగా ప్రతిఒక్కరు పారిశుధ్య నిర్వాహణకు సహకరించి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ యల్.బ్రహ్మయ్య అన్నారు.శనివారం మండలంలోని కోవిలంపాడు,ఆనికాళ్ళపల్లె గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి చెత్తసేకరణను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో స్వచ్ఛకార్మికులు చేపడుతున్న చెత్తసేకరణ అదేవిధంగా చెత్తసంపద కేంద్రాలకు చేరవేయడం గ్రామాల పరిశుభ్రతను ఎంపీడీఓ పరిశీలించి అనంతరం ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా నిర్వహిస్తున్న సమాచారం గ్రామాల్లో రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు మురుగునీరు నిల్వలు లేకుండా చూడాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ప్రతిఒక్కరు మొక్కలు పెంచాలని స్వచ్ఛ గ్రామాల లక్ష్యానికి సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ బ్రహ్మయ్య వెంట పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

## చట్టాలపై అవగాహన

ఉలవపాడు మేజర్న్యూస్ ఉలవపాడు లోని వెలుగు కార్యాలయంలో కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం ఈ.నారి,వి.ఓ.ఏలకు చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాలు,మాదక ద్రవ్యాలు,రోడ్డు భద్రత, మహిళల పై జరిగే నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివ రించారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏ.పి.ఎం కృష్ణయ్య, సీ.సీలు మహిళలు పాల్గొన్నారు.



## ఆయుష్ శాఖ జోన్-3 నూతన ఆర్డిడిగా డాక్టర్ శేఖర్‌రాజు బాధ్యతలు స్వీకరణ



ఒంగోలు, మేజర్న్యూస్ : ఆయుష్ శాఖ జోన్-3 నూతన రీజనల్ డిప్యూటి డైరెక్టర్ (ఆర్డిడి)గా డాక్టర్ ఎం.శేఖర్‌రాజు బాధ్యతలు చేపట్టారు. శనివారం పాత రిమ్స్‌లోని ఆయుష్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కడప ఇన్‌చార్జ్ ఆర్డీడీగా, అదే విధంగా నెల్లూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా కొనసాగుతున్నారు. పదోన్నతిపై జోన్ -3 ఆర్డీడీగా ఒంగోలు వచ్చారు. నూతన బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎం. శేఖర్‌రాజుకు ఆయుష్ శాఖలోని అన్నీ విభాగాల వైద్యాధికారులు, కార్యాలయ అధికార, సిబ్బంది పూల గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరక్షరాస్య నిర్మూలనకు ఉల్లాస్ అక్షరాంధ్ర సెంటర్' ప్రారంభం



పామూరు, మేజర్న్యూస్: నిరక్షరాస్యాన్ని పూర్తిగా నిర్మూలించి ప్రతి పౌరుడిని అక్షరాస్యుడిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని పామూరు గ్రామపంచాయతీ పరిధిలో సాయంత్రం ప్రారంభించారు. పట్టణ పంచాయతీ పరిధిలోని ఇరువురు రోడ్డులో శనివారం సాయంత్రం ఉల్లాస్ అక్షరాంధ్ర సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నారా యణ గుప్తా, డిప్యూటి ఎంపీడీవో షేక్ హాజరత్ అలీ, ఎంఈఓ కోటిరెడ్డి, వెలుగు సిసి శ్రీను, టిడిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీరబాబు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు ఇరి కోటిరెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## యుఎఫ్ఎస్ సర్వే, ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలి: ఎంపీడీవో

పంగులూరు, మేజర్న్యూస్: మండలంలోని చందలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న యు. ఎఫ్. ఎస్. సర్వే మరియు ఇంటి పన్ను వసువులను మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.స్వరూప రాణి శనివారం పరిశీలించారు. ఈ పరిశీలన లో భాగముగా పంచాయితీ కార్యదర్శికి, సచివాలయ సిబ్బంది యు. ఎఫ్. ఎస్. సర్వే మరియు ఇంటి పన్ను వసూలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న మంచినీటి పైప్ లైన్ వర్క్ ను పరిశీలించి త్వరితగతిన పని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశ దరఖాస్తు ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్న్యూస్ : శనివారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లో డా. బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి నుండి జూనియర్ ఇంటర్ వరకు ప్రవేశాల దరఖాస్తుల ఆహ్వానంపై రూపొందించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ జయ పాల్గొన్నారు.

## ఉప్పుగుండూరులో టాలెంట్ టెస్ట్



నాగులుప్పలపాడు, మేజర్న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ మాజీ సర్పంచ్ గోగినేని న్యాషాభక్తరాజు 42వ వర్ధంతి సందర్బంగా ఆయన ఆశయాలను బావితరాలకు అందించే విదంగా శనివారం భక్తయ్య విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో ఉప్పుగుండూరులో గ్రామస్దాయిలో 6, 7, 8, 9, తరగతుల విద్యార్ధినీ విద్యార్దులకు టాలెంట్ టెస్ట్, వ్యాసరచన, డిబేట్,తదితర పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో జిల్లాపరిషత్ హైస్కూల్,సరస్వతి హైస్కూల్, ఆక్స్ ఫర్డ్ హైస్కూల్, ఆర్‌వివి హైస్కూల్ తదితర పాఠశాలల నుండి విద్యార్దినీ విద్యార్దులు ఘుమారు 300మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవాకార్యకర్త తెలగతోటి శామ్యూల్, భక్తయ్య విజ్ఞానకేంద్రం కమిటిసభ్యులు టి.శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, కాకాని సుబ్బారావు, యు.వెంకటేశ్వర్లు, ఎన్.రామారావు, కృష్ణ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌గా శ్రీరామ్‌మూర్తి



దర్శి మేజర్న్యూస్: దర్శి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్‌గా బొబ్బ శ్రీరామమూర్తి నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ మహేష్ రావు ఆదాయానికి మించిన ఆస్తులు కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. దర్శి ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్‌గా శ్రీరామ్ మూర్తి నియమిస్తూ మున్సిపల్ కమిషనర్ డైరెక్ట్ నుండి శనివారం ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఈ సందర్భంగా శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వార్డులో పర్యటించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




అభివృద్ధి ప్రధాతకు
జన్మదిన
శుభాకాంక్షలు
కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
నిత్య శ్రామికుడు, పేద ప్రజల ఆశాజ్యోతి,
మా డైనమిక్ శాసనసభ్యులు
టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు
డాక్టర్ ముక్కు
ఉగ్ర నరసింహారెడ్డి గారికి
మా హార్థిక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు,కనిగిరి
టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు
వేమూరి రామయ్య
మండల పార్టీ అధ్యక్షులు, పీ.సీ. పల్లి
వేమూరి లక్ష్మయ్య
టి.డి.పి. నాయకులు, పీ.సీ. పల్లి
హోటల్ సితార వేలైడేస్, ఎ.ఎస్. సిద్ధార్థ రెసిడెన్సి
ద్వారకా రెసిడెన్సి, స్వాగత్ రెసిడెన్సి, కాకినాడ

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అమృతలూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం శనివారం అందింది.ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితుల వైద్య ఖర్చుల బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు. సంబంధిత అధికారుల పరిశీలన అనంతరం లబ్ధిదారులకు సహాయాన్ని మంజూరు చేశారు. ఈ సహాయం చెక్కుల రూపంలో



లబ్ధిదారులకు అందజేయబ డింది.గ్రా మాల వారీగా మంజూరైన మొత్తం మోపర్రు గ్రామంకు చెందినమాతంగి చిట్టెమ్మకు రూ 59,279లు, చెర్రోలు సమర్పణ రాజు కు రూ 37,205 లు, ముల్పూరు గ్రామంకు చెంది న గంట రవికాంత్ రూ 46, 675 లు, కూచిపూడి గ్రామంకు చెందిన వేములపల్లి సతీష్ రూ 34,324 లు,గోవాడ గ్రామ నివాసి దీవి యోగానంద దీక్షితులు రూ 20,180లు, పెదపూడి గ్రామ కు చెందిన జొన్న శారద కు రూ 18,500 లు. ఈ సం దర్భంగా మొత్తం ఆరుగురికి రూ.2,16,163 లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయబడింది.ఈ చెక్కులను మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు ఆనంద బాబు లబ్ధిదారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు స్వయంగా శనివారం అందించారు.




## నేడు ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ ద్వైవార్షిక మహాసభలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ 24వ ద్వైవార్షిక మహాసభలు, రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్, ఇంకొల్లు 35వ వార్షికోత్సవం, హేతువాద మానవవాద అధ్యయన తరగతులు, గ్రంధా విష్కరణలు వంటి కార్యక్రమాలకు ఇంకొల్లులో రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్ వేదికైంది. ఉదయం 8 గంటల నుండి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమాలు జరగనున్నాయని ఇంకొల్లు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ అధ్యక్ష, కోశాధికారులు మేడూరి సత్యనారాయణ, నల్లమోతు రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.



## ఎంఈఓ కార్యాలయాన్ని సందర్శించిన ఏఎల్ఎస్ కోఆర్డినేటర్

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని విద్యాశాఖ కార్యాలయాన్ని శనివారం సమగ్ర శిక్షా జిల్లా ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ సత్యసాగర్ సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ హాస్టల్స్ ప్రతిపాదనలు, బడి బయట పిల్లల గుర్తింపు, రవాణా సౌకర్యం లేని ప్రాంతాల నుంచి పాఠశాలలకు హాజరవుతున్న విద్యార్థుల కోసం రవాణా భత్యం ప్రతిపాదనలు తదితర అంశాలపై సి ఆర్ ఎం టి ఎస్ లతో చర్చించారు. విద్యార్థుల మౌలిక సదుపాయాలపై చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సి ఆర్ ఎం టి లు కమల్, విష్ణు, వెంకదాస్, మండలంలోని సాంకేతిక సిబ్బంది సుప్రియ, జయశ్రీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో అనారోగ్యానికి గురై వివిధ ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్సలు చేయించుకున్న వారికి ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ జరుగుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మార్కెట్ యార్డు నందు ఆదివారం సాయంత్రం గం 4 లకు జరిగే ఈ కార్యక్రమానికిభట్టిప్రోలు మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)చెక్కులు శాసన సభ్యులు గారి చేతుల మీదుగా పంపిణీ చేయబడతాయన్నారు. చెక్కు ఎవరి పేరు మీద మంజూరైందో ఆ లబ్ధిదారు మాత్రమే స్వయంగా హాజరు కావలెనన్నారు. కావున భట్టిప్రోలు మండలం కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా సాయిబాబా కోరారు.




## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామంలో నున్న పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం డ్రగ్ అబ్యూస్ కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది.మత్తు పదార్థములకు అలవాటు పడరాదనీ,బంగారు భవిష్యత్ నాశనము చేసుకో కూడదని జంపని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సిబ్బంది తెలియచేసారు.సిగరెట్, పాన్,గంజాయి,మొదలైన వాటివలన, ఆరోగ్యం చెడిపోతుందని సైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ నరసింహారావు తెలియచేసారు.డ్రగ్స్ కు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమం లొ ఇంచార్జ్ హెడ్మిస్ట్రెస్ భాగ్యమ్మ, మధుమయి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలకు బాపట్ల సేవా సేతు భరోసా

సూర్యప్రతినిధి, బాపట్ల

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు బాపట్ల సేవా సేతు భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రేపల్లెలోని బిసి బాలికల కళాశాల వసతి గృహానికి కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ విరాళంగా ఇచ్చిన 10ర్యాక్ లు, 10 ఫ్యాన్ లను కలెక్టర్ పరిశీలించారు. వాటిని కలెక్టర్ చేతుల మీదుగా బీసీ సంక్షేమ శాఖ అధికారికి శనివారం అందజేశారు. బాపట్ల సేవా సేతు ద్వారా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. రెవిన్యూలో ఉప తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన దేవిశెట్టి మస్తానయ్య జ్ఞాపకార్థం ఆయన తనయుడు కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ తన విరాళాలను విద్యార్థినీలకు వినియోగం చడం అభినందనీయమన్నారు. రేపల్లె లోని బిసి బాలి



కల కళాశాల వసతి గృహంలోని విద్యార్థినీల కొరకు రూ.50 వేలు విలువచేసే సామగ్రి ఇవ్వడం సంతోషదాయ కమన్నారు. వాటికి సంబంధించిన బిల్లులను అందజేశారు. ప్రజలు చాలా మంది తమ దాతృత్వాన్ని విరాళాల ద్వారా చాటుకుంటున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిని శివలీల, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.




## హైస్కూల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులచే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణం, మాదకద్రవ్యాల వినియోగం, బాలికల సంరక్షణ తదితర అంశాలపై సందేశాత్మకంగా చిత్రలేఖనం, క్రాఫ్ట్ తో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్లు ప్రభావతి, వాణి, ఉపాధ్యాయులు సుద్దపల్లి నరసింహారావు, నాగేశ్వరరావు, కృష్ణారావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 28వ వార్డు కౌన్సిలర్ కీర్తి వెంకటరావు టిడిపిలో చేరిక

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయి. చీరాల పట్టణంలోని 28వ వార్డు కౌన్సిలర్ కీర్తి వెంకటరావు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య సమక్షంలో కీర్తి వెంకటరావు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య కీర్తి వెంకటరావుకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కీర్తి వెంకటరావుతో పాటు గిదుగు మస్తాన్, అక్కల శ్రీకాంత్ రెడ్డి, బోయిన కృష్ణ తమ అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి గడియార



స్తంభం బస్టాండ్ సెంటర్ మీదుగా పేరాల శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొం డయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో చీరాల నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ముందుకు సాగుతుండటంతో ఆకర్షితులై వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో టిడిపి పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు.



## రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం గ్రామంలో నూతన రహదారి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, పార్లమెంట్ అధికార ప్రతినిధి సొపాటి గ్లోరి యానెట్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బొలగాని సోమయ్య,మరియు కూటమి నాయకులు అధికారులు వెంకటపతిరాజు, సాంబమూర్తి రాజు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తున్నారని శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పేర్కొన్నారు. కర్లపాలెం మండలంలోని నర్రావారిపాలెం, గాంధీనగర్,కర్లపాలెం, యాజలి గ్రామాలలో ఉపాధిహామీ పథకం నిధులు 3.44 కోట్లతో నిర్మించనున్న రహదారుల నిర్మాణంకు శంకుస్థాపన పూజలు చేశారు.ఈ సందర్భంగా నరేంద్రవర్మరాజు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు అయిన రహదారులు, త్రాగునీరు, సాగునీరు అందించనున్నామన్నారు.కేంద్రం, రాష్ట్రం నిధులు తీసుకొచ్చి అందమైన బాపట్ల ను నిర్మిస్తున్నామన్నారు.ఈ ఏడాది మే నెల లోనే సాగునీరు తీసుకొచ్చి జూన్ నెలలోనే రైతులు వరి నాట్లు వేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు.ప్రజలే దేవుళ్ళు,సమాజమే దేవాలయంగా భావించి కూటమి ప్రభుత్వం సమాజాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి,తహశీల్దార్ శ్రీదేవి,ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, జనసేన పార్టీ బాపట్ల సమన్వయ కర్త నామన శివన్నారాయన, టీడీపీ నాయకులు పమిడి భాస్కరరావు,మాడా శ్రీనివాసరావు, షేక్ బాజి,పఠాన్ అహ్మద్ బాషా,మోపర్తి జాన్,నక్కల వెంకట స్వామి,ఊర్లమ్మ , బుల్లియ్య,కట్టా సుజాత, మద్దాల మునలయ్య, బొద్దుకూరి విజయ, పెనుమెత్స బాపిరాజు,వెంకట రామరాజు, ముదునూరి రామరాజు,పిట్ల వసంతరెడ్డి,కాజా తదితరులు పాల్గొన్నారు



## బండ లాగుడు ప్రదర్శనలో బసవన్న మృతి

తర్లుపాడు,మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ వేణుగోపాల్ స్వామి బ్రహ్మోత్సవాల అపశృతి. బ్రహ్మోత్సవాలసందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పశుప్ ప్రదర్శనలో బండ లాగుతూ ఎద్దు మృతి...మృతి చెందిన ఎద్దు నంద్యాల జిల్లా అలగనూరుకు చెందిన రైతు కు చెందినది... రాష్ట్రస్థాయి పశువు ప్రదర్శన లో మృతి చెందిన బసవన్నను ట్రాక్టర్ పై ఉంచి మేళతాళాలతో ఊరేగిస్తూ తరలించిన గ్రామ ప్రజలు.

# మండల పరిధిలో రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

బాపట్ల బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలో అభివృద్ధి పనులే లక్ష్యంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు. శనివారం మండల పరిధిలోని పూండ్ల గ్రామంలో ఎన్.ఆర్.జి.ఎస్ నిదులతో నిర్మించనున్న నూతన సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అప్పికట్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో నూతనంగా నిర్మించిన ఫ్రీఖీా (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్) గోడౌన్‌ను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా బత్తిపూడి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది ఇందులో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు





బాపట్ల ఎమ్మెల్యే మేగేస్నాన్ నరేంద్ర వర్మ రాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పికట్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీఖీా గోడౌన్ వల్ల ఈ ప్రాంత రైతులకు తమ ఉత్పత్తులను భద్రపరుచుకోవడానికి ఎంతో మేలు జరుగుతుందని, తద్వారా రైతులకు గిట్టుబాటు ధర పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, పంచాయతీ రాజ్ అధికారులు, రైతులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అధైర్యపడొద్దు పార్టీ అండగా ఉంటుంది: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్:అధైర్య పడవద్దు టిడిపి పార్టీ అండగా ఉంటుం దని బాధిత కుటుంబానికి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భరోసానిచ్చారు. మండలంలోని రాజంపల్లి గ్రామంలో ఇటీవల హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన ఫణిదపు కోటేశ్వరరావు కుటుంబాన్ని డాక్టర్ లక్ష్మీ పరామర్శించారు. మృతుని కుమారుడు వెంకట్రావు, కుటుంబాన్ని పరామర్శి ంచి, కుటుంబ సభ్యులను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్,మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు ఓదార్చారు, ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చ య్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి-సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, రాజంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట ఏడుకొండలు, స్థానిక నాయకులు తదితరులుపాల్గొన్నారు.



## సహ చట్టం అమలుకు టిడిపి ప్రభుత్వం చొరవ: ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్టంలో సమాచాహక్కు చట్టం అమలులో తెలుగుదేశం ప్రభుత్వం చొరవ తీసుకొంటున్నదని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు పేర్కొన్నారు. శనివారం పట్టణ ఎమ్మెల్యే కార్యాలయం లో చట్టాలతో కూడిన ఫోరమ్ ఫర్ ఆర్టిఐ బాపట్ల జిల్లా కెలాండర్ ను నరేంద్ర వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖాళీగా ఉన్న రాష్ట్ర సమాచార కమిషనర్ 5 పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసి ఆర్టిఐ అమలుకు పలు చర్యలు తీసుకొంటున్న దని చెప్పారు.పేద ప్రజలకు బ్రాహ్మాస్త్రంగా చట్టం ఉపయోగ పడుతుంది అన్నారు. నీతి నిజాయితీ గల సంస్థ గా ఎఫ్ ఆర్టిఐ ప్రజలకు అవగాహన కల్పించటం, ప్రజల సమస్య ల పరిస్కారానికి కృషి చేయటం పట్ల హార్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎం. అమృత రాజు అధ్యక్షత వహించారు.జాతీయ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి ఏసుదాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరకొండ రాము, జిల్లా మహిళా కన్వీనర్ కె.అమృత, జిల్లా కార్యదర్శి బదుగు కిషోర్,జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, టౌన్ ప్రెసిడెంట్ కె. హేబెల్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతగా పని చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకా లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు మండలంలో ప్రజా సమస్యలు పరిష్కరిం చడానికి అధికారులు తమ వంతు కృషి చేయా లని అధికారులను ఆదేశించారు మం డల కేంద్రమైన వెలిగండ్ల మండల పరిషత్ కార్యాల యంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షు రాలు రామన మహాలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా శాస నసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసిం హారెడ్డి హాజరయ్యా రు. సమీక్ష సమావేశంలో విద్య, వైద్యం, త్రాగు నీరు, రెవిన్యూ, ఉపాధి హామీ, వ్యవసాయ శాఖ, విద్యుత్, తదితర శాఖలపై సమీక్ష నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని



గ్రామంలో త్రాగు నీటి సమస్య లేకుండా చూడా లని అధికారు లను ఆదేశిం చారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి రామ న తిరుపతి రెడ్డి, మండల పరిషత్ అభి వృద్ధి అధికారి రెడ్డి గారి గంగా ధర్, తహసిల్దార్ ఎన్ వాసు అసిస్టెంట్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి శిల్ప, పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మయ్య, మండల పరిషత్ సిబ్బంది షేక్ మహబూబ్ బాషా, ఖాదర్ బాషా, మండల స్థా యి వివిధ శాఖల అధికా రులు పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## రజతోత్సవ వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోనీ సూర్య విద్యనికేతన్ పాఠశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యా సంస్థ అధినేత బ్రాహ్మణంద రెడ్డి & పద్మావతి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వారి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు వారిని మేళతాళాలతో సాగర స్వాగతం పలికారు రజతోత్సవ వేడుకల్ని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ 2001లో ప్రారంభించినపుడు ఈ ప్రాంతంలో విద్యార్థిని, విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య అందించాలని ఉత్తమ మైన భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలి అని లక్ష్యంతో ప్రారంభించారు కట్టుబడి పనిచేశారు నేడు నెంబర్ 1స్కూల్ గా సూర్య ఎదిగింది అని క్వాలిటీ లో మార్కాపురం, ఒంగోలు కంటే తక్కువ ఫీజు లతో మోడల్ స్కూల్ గా తీర్చి దిద్దాలి అని ఈ స్కూల్ లో 1860 మంది విద్యార్థులు చదువుతున్న ఎంతో డిసిప్లిన్ గా



ఉంటారు కాబట్టే నా ఇద్దరు పిల్లలు ఇక్కడే చదివించాను రాబోవు రోజుల్లో నేను చదివింది సూర్య విద్యా నికేతన్ అని గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రయోగాలకు సంబంధించిన ప్రయోగాలను పరిశీలించి వాటి వినియోగం గురించి తెలుసుకున్నారు సూర్య విద్యా సంస్థ, అధినేత బ్రాహ్మణంద రెడ్డి మరియు యాజమాన్యం ఎమ్మెల్యే ని గజ మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు,కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి , సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, బోయిలపల్లి కిషోర్, రమేష్ రెడ్డి, బాబాయ్, పట్టణ నాయకులు తదితరులు రజతోత్సవంలో పాల్గొన్నారు.

## నేనున్నా.. ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తా: కలెక్టర్

సూర్యప్రతినిధి బాపట్ల

మీకు నేనున్నాను... ఏ సమస్య వచ్చినా నాతో చెప్పండి... అన్ని పరిష్కరిస్తాను. మీకు అవసరమైనవన్నీ సమకూర్చే బాధ్యత నాది అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, భరోసా ఇచ్చారు. కరోనా వల్ల తల్లిదండ్రులను కోల్పోయి పీఎం కేర్ పథకం లబ్ధిదారులైన ఆరుగురు అనాథ పిల్లలతో హైబ్రిడ్ మోడ్ లో కలెక్టర్ శనివారం ముఖా ముఖిగా మాట్లాడారు. మీ చదువుకు ఏది అవ సరమో, వాటన్నిటిపై సంక్షిప్త పరిచయ వివరాలను సిద్ధం చేసి ఇస్తే బాపట్ల సేవా సేతు ద్వారా మీకు సమకూరుస్తానని కలెక్టర్ చెప్పారు. జిల్లాకు చెందిన లబ్ధిదారులైన ఆరుగురు పిల్లలు తిరుపతి, నంద్యాల, తెనాలి ప్రాంతాలలో విద్యన



భ్యసిస్తున్నట్లు వివరించారు. చదువుకోడానికి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అంటూ సాహితిదాస్, సాయికుమార్ లతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. తల్లిదండ్రులు లేరని చింతించవద్దు. మీకు ఏది అవసరమో ధైర్యంగా నాతో చెప్పండి.. మీకు వాటిని అందజేస్తాను. బాగా చదువుకోండి మీకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని వారిలో స్ఫూర్తినింపారు.



## జెండర్ వనరుల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాల మండలంలో జెండర్ వనరుల కేంద్రం (GRC)ను శనివారం ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. జెండర్ సమస్యలు, లింగ ఆధారిత కేసుల్లో బాధితులకు న్యాయ సహాయం, కౌన్సెలింగ్, వైద్య సేవలు, పోలీస్ స్టేషన్లు, వన్ స్టాప్ సెంటర్లు, న్యాయవాదులు, మహిళా శిశు సంక్షేమ శాఖతో అనుసంధానం వంటి సేవలను ఈ కేంద్రం ద్వారా అందించనున్నారు. మహిళలకు హక్కులపై అవగాహనతో పాటు సామాజిక భద్రతా పథకాల ప్రాప్తి కల్పించనున్నారు.ఈ సందర్భంగా స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ కింద మహిళలకు రెండు కోట్ల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నాగేశ్వరావు, పార్టీ అధ్యక్షుడు సురేష్, జిల్లా జెండర్ డీపీఎం మేనేజర్ సనిత, ఏపీఎం కడెం మధుసూదన్ రావు, వేటపాలెం ఏపీఎం కాటి అంజిబాబు, సీసీలు శీను, వేణు, కవిత, బుజ్జి మరియు వివోఏలు పాల్గొన్నారు.



## నివాళులు అర్పించిన ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో వినుకొండ చిన్నా పెద్దనాన్న అయిన వినుకొండ టైటస్ (61) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు "ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి వారి గ్రామం వద్దకు వెళ్లి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తేలిపారు వీరితో పాటు కడియం శేషగిరి, పందిటి రజిని బాబు, గుర్రం డానియల్ మండల , పంచాయతీ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన సాగిరి నరసింహారావు కుటుంబంకు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆర్థికసాయంను పార్లమెంట్ ఉపాధ్యక్షులు మద్దాల ముసలయ్య,మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి,యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న చేతుల మీదగా అందజేశారు.ప్రభుత్వ పరంగా నరసింహారావు కుటుంబంను అన్ని విధాలా ఆదుకుంటామని తెలియజేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు.



## యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర అసోసియేషన్ UWGEA 237/2024ఆదేశాల మేరకు ఈరోజు మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో ఎస్ జి ఎస్ డబ్ల్యూ గారి సమక్షంలో మన యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించడం అయినది ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనరల్ సెక్రెటరీ బి.రంగస్వామి (బి ఆర్ ఎస్), జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనమల సురేష్ కుమార్ రెడ్డి, గుడిమెళ్ళ రాజామోహన్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.


జన్మదిన శుభాకాంక్షలు
మనసున్న మహారాజు, కనిగిరి నియోజకవర్గ
ప్రజల అభిమాన నాయకులు,
ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు,
మా డైనమిక్ శాసనసభ్యులు
డా॥ ఉగ్ర నరసింహారెడ్డి గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు
మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్
టిడిపి బి.సి.సెల్ మండల అధ్యక్షులు
పామూరు
షేక్ గౌస్ బాష
ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు, పామూరు
రేగలగడ్డ కోటేశ్వరరావు
టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు
బలిజపాలెం
కొప్పల్లి నాగేశ్వరరావు
టిడిపి నాయకులు
కొడిగుంపల
మోరుబోయిన నరసింహారావు
మోపాడు రిజర్వాయర్ వైస్ ఛైర్మన్
కల్లూరి తిరుపతయ్య
టిడిపి గ్రామ కమిటి అధ్యక్షులు
దాదిరెడ్డిపల్లి
ఆరెకొండ హరిప్రసాద్
టి.డి.పి. సీనియర్ నాయకులు
నుచ్చుపొద
చీమలదిన్నె రవీంద్రబాబు
టిడిపి బూత్ ఇన్‌ఛార్జి
అయ్యవారిపల్లి
ఆవుల రమణమ్మ
టిడిపి సీనియర్ నాయకురాలు
బూత్ ఇంచార్జ్, తిరగలదిన్నె
కొంపల్లి వెంకట రాజేంద్ర
టి.డి.పి. సీనియర్ నాయకులు,
చట్టుమడుగు






# గిరిజన జీవితాల్లో 'సౌర' విప్లవం

నల్లమల చీకట్లను చీల్చిన మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ రాజాబాబు

పాలుట్ల గిరిజనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైనం

గిరిజనులతో కలిసిపోయి భోజనం చేసిన మంత్రి, కలెక్టర్

రూ.2.86 కోట్లతో 611 కుటుంబాలకు ఉచితంగా సోలార్ పరికరాలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాల తర్వాత తొలిసారి పాలుట్ల గిరిజన తండాల్లో వెలుగులు నిండాయి. ఇప్పటివరకు విద్యుత్‌కు నోచుకోని గిరిజన తండాలకు ప్రభుత్వం సోలార్ విద్యుత్‌తో కొత్త జీవితాన్ని ఇచ్చింది. రూ.2.86 కోట్ల వ్యయంతో 611 గిరిజన కుటుంబాలకు ఉచితంగా ఆఫ్ గ్రిడ్ సోలార్ గృహ విద్యుద్దీకరణ పథకం అమలు చేశారు. ఈ పథకాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ రాజబాబులు ప్రారంభించారు. ప్రతి కుటుంబానికి రెండు ఫ్యాన్లు, ఐదు ఎల్‌ఈడీ లైట్లు, మొబైల్ చార్జింగ్ సాకెట్‌తో కూడిన సోలార్ పరికరాలు అందించారు. ఇప్పటివరకు చీకట్లోనే జీవితం గడిపిన గిరిజన కుటుంబాలకు ఇది నిజంగా వెలుగుల పండుగగా మారింది. సాంప్రదాయ విద్యుత్ లైన్లు చేరని అటవీ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఈ పథకం మరోసారి నిరూపించింది. గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి స్పష్టం చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పాలుట్ల గిరిజన తండాలు జనావాసాల నుంచి




సుమారు 60 కిమీ దూరంలో ఉంటాయి. అక్కడి గిరిజనులను చేరుకోవాలంటే నల్లమల్ల అడవుల్లో 3 గంటలు ప్రయాణం చేయాల్సిందే. దశాబ్దాల తరబడి వారు కనీసం సాంప్రదాయ విద్యుత్‌కు కూడా నోచుకోలేదు. అక్కడక్కడా కనిపించే సోలార్ విద్యుత్ వెలుగులతో అరకొర వసతులతో అక్కడి ప్రజలు జీవనం గడిపేవారు. ఆ గిరిజన తండాల్లో వెలుగులు నింపాలనే ఓ వ్యక్తి తాపత్రయం మంత్రిని కదిలించింది. గతంలో యర్రగొండపాలె నియోజకవర్గం పర్యటనకు వచ్చిన మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి గిరిజనుల విద్యుత్ లేమి విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. మంచి పనులను ప్రోత్సహించడంలో ముందుండే సీఎం ఆఫ్ గ్రిడ్ సోలార్ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనితో పాలుట్ల గిరిజన తండాల్లోని సుమారు 611 కుటుంబాలలో సోలార్ వెలుగులు నింపాయి. సుమారు రూ.2.86 కోట్ల వ్యయంతో ప్రతీ ఇంటికి ఒక ఫ్యాను, 5 ఎల్‌ఈడీ లైట్లు, మొబైల్ ఫోన్ చార్జింగ్ సాకెట్ ను మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ తండా వాసులకు అందజేశారు.

**మూడు గంటల ప్రయాణించి.. ఆతిథ్యాన్ని స్వీకరించి...**

రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్న ఆరు గిరిజన తండా గ్రామాలను చేరుకోవడానికి మంత్రి గొట్టిపాటి, ఆయన బృందం మూడు గంటలు ప్రయాణించారు. అక్కడి చేరుకున్న మంత్రి బృందానికి గిరిజనులు వారి సంస్కృతీ, సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. సోలార్ బ్యాటరీ స్టోరేజ్ వసతి కల్పించిన పలు ఇళ్లను మంత్రి సందర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు వారి పిల్లల చదువులు, జీవన విధానం గురించి వారి మాటల్లోనే విన్నారు. గిరిజనులతో మమేకమై వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎన్నికల సమయంలో మినహా కనీసం తండాల వైపు ఎవరూ చూడని పరిస్థితుల్లో మంత్రి గొట్టిపాటి చర్యలకు చెంచు గూడేలకు చెందిన గిరిజనులందరూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్‌బాబు, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డితో పాటు కూటమి నేతలు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపుదాడులు

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఫుడ్ సేఫ్టీ కమిషనర్, డైరెక్టర్ ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలో ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్, లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీస్, స్వీట్స్ షాపుల్లో లోపాలు బయటపడ్డాయి. మొత్తం 10 ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో, పలు హోటళ్లలో ముందురోజు వండిన ఆహారం, మాంసాహారాన్ని ఫ్రిడ్జ్‌లలో నిల్వ ఉంచడం, అలాగే కాలం చెల్లిన ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని సీజ్ చేసి సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. స్వీట్స్ షాపులు, బేకరీల్లో కూడా ఎక్స్పైరీ అయిన ఆహారం, తయారీ తేదీ, గడువు తేదీ లేకుండా ప్యాకేజ్డ్ ఫుడ్ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ తనిఖీల్లో మొత్తం 21 ఆహార నమూనాలను సేకరించి పరీక్షల కోసం ఫుడ్ ల్యాబరేటరీకి పంపించారు. నివేదిక వచ్చిన అనంతరం నిర్వాహకులపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు



తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఫ్రిడ్జ్‌లలో నిల్వ ఉంచిన 50 కేజీల మాంసాహారాన్ని పూర్తిగా నాశనం చేశారు. అలాగే ఎక్స్పైరీ స్టాక్, స్టేల్ ఫుడ్ నిల్వలు బయటపడటంతో సంబంధిత వ్యాపారులకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 20 కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో వివిధ జిల్లాల అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, డిప్యూటీ కంట్రోలర్, అసిస్టెంట్ కంట్రోలర్ (లీగల్ మెట్రాలజీ) బృందాలు పాల్గొన్నారు.




## సమిష్టిగా జిల్లాను అభివృద్ధి చేసుకుందాం

### 'దిశ' కమిటీ సమావేశంలో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను సమర్థంగా వినియోగిస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికార యంత్రంగానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సూచించారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. శనివారం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన దిశా కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి కేంద్ర పథకాల అమలులో పురోగతిని ఆయన సమీక్షించారు. డ్వామా, డి.ఆర్.డి.ఏ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ, విద్యుత్, పరిశ్రమలు, పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్, చేనేత - జౌళి, మత్స్య, ఐసిడి ఎస్, విద్యాశాఖల ద్వారా అమలు అవుతున్న పథకాలకు కేటాయించిన నిధులు, వాటిని ఖర్చు చేస్తున్న విధానంపై ఆయన ఆరా తీశారు. జాతీయ రహదాల ప్రాధికార సంస్థ, రైల్వే, బిఎస్‌ఎన్‌ఎల్ ప్రాజెక్టుల అమలులో జరుగుతున్న అడ్డంకుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేసేలా పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ బి.చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, దిశా కమిటీ గౌరవ సభ్యులు కొర్రపాటి శ్రీనివాసరావు, ముదావత్ సూర్య నాయక్, బద్ధిపూడి మార్క్, దొడ్డా పార్వతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

# రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి కృషి: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రైతుల భూమి హక్కులను చట్టబద్ధంగా పరిరక్షించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని గతంలో భూ రికార్డులో ఉన్న లోపాలు అస్పష్టత కారణంగా రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాటికి శాశ్వత పరిష్కారంగా మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలం, రాజంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో లోని అన్నవరం లో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అధికారులతో కలిసి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పబ్లిసిటీ పిచ్చితో రైతుల పట్టాదారు పుస్తకాలపై జగన్ బొమ్మ వేయించుకొని వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. ఈ సర్వే ప్రక్రియ ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతుల హక్కులు స్పష్టం గా నమోదవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తహసిల్దార్ శ్రావణ్ కుమార్ మున్సిపల్ చైర్మన్ నా రపు శెట్టి పిచ్చయ్య ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, రాజంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట ఏడుకొండలు, గ్రామ నాయకులు ఫణితపు వెంకట్రామయ్య, ఫణితపు వెంకట్రావు, దామా కృష్ణ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.








## బాల్య వివాహాలను అరికడదాం: అమృతవాణి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజలందరూ సహకరించాలని వేమురూ సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. శనివారం జంపని అంగన్వాడీ కేంద్రంలో బాల్యవివాహాల పై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టం 2006 ప్రకారం బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలలోపు వివాహాలు జరపరాదన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరం అన్నారు. బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే జైలు శిక్ష పడుతుంది అన్నారు. మూఢనమ్మకాలు సాంప్రదాయాలు మరియు బాలికలకు భద్రత లేకపోవడం వలన బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. బాల్య వివాహాల వలన ఆడపిల్లలు శారీరకంగా మానసికంగా విద్యకు దూరం అవడం వలన మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఒక ఆడపిల్లను చదివించడం వలన ఒక కుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు. నేటి బాలికలే రేపటి పౌరులని బాల్య వివాహాల ను అరికట్టి బంగారు సమాజం నిర్మిద్దాం అంటూ గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.



## లింగోద్భవ స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామములో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 15వ తారీఖున జరిగే మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించాలని ట్రస్టు బోర్డు చైర్మన్ పరిమి రామకృష్ణ సాయిబాబు తెలియపరిచారు. మహాశివరాత్రి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు ఆలయానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల కు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని ఆలయంలో జరుగు వివిధ కార్యక్రమాల గురించి ట్రస్ట్ బోర్డు సభ్యులకు దేవస్థానం ఈవో వివరించారు. స్వామివారికి తెల్లవారుజాము నుండి జరుగు అభిషేక కార్యక్రమాలు భక్తులకు తీర్థప్రసాద వినియోగములు లింగోద్భవ కాలంలో జరుగు అభిషేకముల గురించి ఆలయ అర్చక స్వామి దండిభోట్ల తారక రాం బాబు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఉయ్యూరు వెంకటేశ్వరరావు, చెట్టుపల్లి సంపూర్ణ, బాదుగల రాజ్య లక్ష్మి, ఉండవల్లి శ్రీమన్నారాయణ, పొట్లూరి వాణి, బుద్ధా నాగరాజు, దండిభోట్ల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారని ఆలయ ఈవో జి నరసింహామూర్తి తెలిపారు.



## జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: రాజు శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. బాపట్ల యువత ఫిట్‌నెస్ ప్రేమికుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బాడీ బిల్డింగ్, కార్డియో పరికరాలను ఈ జిమ్‌లో అందుబాటులో ఉంచారు. నేటి యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరూ వ్యాయామం అలవర్చుకోవాలని, శారీరక దృఢత్వం ఉంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఇలాంటి ఫిట్‌నెస్ సెంటర్ల ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నరేంద్ర వర్మ రాజు హితవు పలికారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులను అభినందిస్తూ, బాపట్ల పట్టణంలో ఇలాంటి మరిన్ని అత్యాధునిక వసతులు రావడం శుభపరిణామమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, జిమ్ నిర్వాహకులు మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో డిజిటల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే





బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని 2వ వార్డు రామకృష్ణపురంలో మెప్మా ఆధ్వర్యం లో డిజిటల్ లక్ష్మి (మినీ ఈ సేవా) షాపును బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా వీజూహీూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, డిజి, లక్ష్మి (ఱఅస్త్రఱ–ఝుఎంస్త్రఎఱ) కామన్ సర్వీస్ సెంటర్‌ను వేగేశన నరేంద్ర వర్మ రాజు శనివారం ఘనంగా ప్రారంభించారు. డిజిటల్ ఇండియా స్ఫూర్తితో, సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డిజి–లక్ష్మి సెంటర్ ద్వారా ఆధార్ సేవలు, రేషన్ కార్డు దరఖాస్తులు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ వంటి వందలాది ఆన్‌లైన్ సేవలు ప్రజలకు అందుబాటు లోకి రానున్నాయి. మెప్మా ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, వారి ఆర్థిక పురోభివృద్ధికి ఈ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ సామాన్య ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా, పారదర్శకమైన సేవలను వేగంగా పొందేందుకు ఈ డిజి–లక్ష్మి కేంద్రాలు ఒక వాంధిలా పనిచేస్తాయి. కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త నామన శివన్నా రాయణ , వార్డు ప్రెసిడె ంట్ అంకాల శ్రీనివాస రావు, మెప్మా అధికా రులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికను అందుబాటులో ఉండేలా పునరుద్ధరించాలి




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణానికి అతి ముఖ్యమైన మల్లిఖార్జున బృందావనం హిందూ స్మశాన వాటికను అందరికీ సౌకర్యవంతంగా, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేట్లు పునరుద్ధరించటానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, బాపట్ల ముందుకు వచ్చింది. బాపట్ల పురపాలక సంఘం అనుమతి పొంది, బృందావనం హిందూ స్మశాన వాటిక డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి, నూతన కమిటీనీ అధికారికంగా ప్రకటించేందుకు సభను ఏర్పాటు చేశారు ఈ సభకు ముఖ్యఅతిథిగా, ఎమ్మెల్యే వేగేసిన నరేంద్రమోరాజు హాజరయ్యారు. కమీషనర్ మాట్లాడుతూ బాపట్ల పురపాలక సంఘం కౌన్సిల్ తీర్మానం నెంబర్ 198 తేదీ 2025 అనుసరించి పురపాలక సంఘ కమిషనర్ ప్రొసీడింగ్స్ 580/ 2024/జి1 తేదీ 21/ 11/ 2025 ప్రకారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి Circle ఇచ్చినామని మున్సిపల్ కమిషనర్ జీ. రఘునాథరెడ రెడ్డి తెలిపారు. శాసనసభ్యులు వేగేసేన నరేంద్ర వర్మ మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ విద్య వైద్య సేవలతో పాటు సాంఘిక అంశాల పైన సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని తనవంతుగా ఆర్థిక సహకారం కూడా అందించి సంస్థ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపినారు . ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు, సంస్థ గౌరవ సలహాదారుడు వలపల శ్రీనివాసరావు సంస్థ చైర్మన్ డాక్టర్ బి శరత్ అధ్యక్షులు పంగులూరి హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, చింత ఏసోబు ఎన్విరాన్మెంట్ కింగ్ సెక్రెటరీ జ్యోత్స్న, సంస్థ డైరెక్టర్ వంకాయలపాటి హరిబాబు, సంస్థ ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్, ట్రెజరర్ సిహెచ్, కేశవులు, కోలా సుబ్బారావు, సంస్థ ఆత్మీయ కమిటీ సెక్రెటరీ కరణం రవీంద్రబాబు సంస్థ జాయింట్ సెక్రెటరీ ఎం. సూరిబాబు, మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి అనంత కుమారి, మహిళా సభ్యులు కర్పూరపు మంజులత, సిహెచ్ శ్రీదేవి, బృందావన కాలనీ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.10 వేల చొప్పున జరిమానా

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఒకటవ పట్టణ ట్రాఫిక్ ఇంచార్జి ఎస్సై పవన్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. ఎనిమిది మందిని కోర్టు లో హాజరుపరచగా చీరాల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విచారించి, ఎనిమిది మందికి ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెచ్చరించారు.

## శ్రీరాముని అవతారంలో శ్రీ వేణుగోపాలుడు



తర్లుపాడు, మేజర్, న్యూస్: మండల కేంద్రమైన తర్లుపా డులో ప్రతిష్టించిన శ్రీరుక్మిణి, సత్యభామ, సమేత, శ్రీ వేణుగోపాల స్వామి, తిరుణాల బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగు తున్నాయి. రోజు కొకవాహనంపైవేణు గోపాలుడు శ్రీ రుక్మిణి, సత్యభామ దేవత మూర్తులుప్రత్యేకపూజలు అందుకొని గ్రామ పుర వీధుల్లో ఊరేగింపుగా బయలు దేరుతు న్నారు. ఇందులో భాగంగా ఐదవరోజుశుక్రవారం హనుమంత వాహనంపైశ్రీరాముని అవతారంలో స్వామివారు కొలువు తీరిమాడవీధుల్లోభక్తులకుఎంతో కనువిందుగా దర్శన మిచ్చారు. ముందుగా హనుమంత, వాహనఉభయదాతలు కీర్తిశేషులు కశ్శెట్టి. వెలుగొండ స్వామి, జ్ఞాపకార్థం ధర్మపత్ని,రామలక్ష్మమ్మ కుమారులు వెంకట జగన్ బాబు, ధర్మపత్ని భాగ్యలక్ష్మి, వీరి కుమారులు, మరియు కీర్తిశేషులు కశ్శెట్టి . వెంకటేశ్వర్లు ధర్మపత్ని అనసూయదేవి వీరి కుమా రులు, కుమార్తెలతో కలిసి స్వామివారికి ప్రత్యేకనైవే ద్యాలతో, పూలమాలల తోకుటుంబసభ్యులందరూదేవస్థానానికి మేళ తాళాల నడుమ తరలి వెళ్లారు .శ్రీవేణుగోపాల స్వామిసన్నిధిలో ఆలయ అర్చకులుకారంపూడి. రమణా చార్యులు, సాయి మోహనాచార్యులు వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిస్వామి వారి ఆశీస్సులను అం దుకున్నారు. ఈసందర్భంగాఆలయప్రధానఅర్చకులు కారం పూడి. రమణాచార్యులు బ్రహ్మోత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఆలయ అనువంశికధర్మకర్త జవ్వాజి. విజయభాస్కరరావు,పలువాహనఉభయదాతలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## నల్లగండ్ల ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు

హనుమంతునిపాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు గౌరవ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి గారి జన్మదిన వేడుకలు ఈ సందర్భంగా చిన్నపిల్లలకి ఐడి కార్డులు వాటర్ బాటిల్స్ ప్యాడ్స్ అందించిన గ్రామ కమిటీ అధ్యక్షులు మలపాటి మనోహర్ రెడ్డి గారు కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మా రం రెడ్డి వెంకట్ రెడ్డి సొసైటీ సింగల్ విండ డైరెక్టర్ వేసపోగు రాజేష్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మారం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి మండల ఐటీడీపీ అధ్యక్షులు యేండ్లురి అశోక్ బూత్ కో కన్వీనర్ వేశపోగు సుకుమార్ బలసాని యేసేబు వేసపోగు జీవయ్య, ప్రవీణ్, విజయ్, కిషోర్, జగన్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేణుగోపాలస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల





తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడులో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు భక్తుల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, స్వామివారిని దర్శించుకున్నారు.ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఆలయప్రధాన అర్చకులుకారంపూడి రమణాచార్యులు,సాయిమోహణాచార్యులు,ఆలయవంశపారంపర్య,ధర్మకర్తజవాజివిజయభాస్కరరావు, మంగళ వాయిద్యాలతోఘన స్వాగతంపలికారు. అనంతరంస్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డిని, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. తిరుణాలసందర్భంగాఏర్పాటుచేసిన ఎడ్లబండ్ల ప్రదర్శన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి ఇమిడి కాశీనాథ్, బీజేపీ ఇన్చార్జి పి.వి. కృష్ణారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్, మాలపాటి వెంకటరెడ్డి, వివిధ రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## స్వర్ణ బాపట్ల జిల్లాగా రూపొందించుకుందాం : కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

పెట్టుబడులతో "స్వర్ణ బాపట్లగా" జిల్లా రూపుదిద్దుకోనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పర్యాటక, సేవా, వైద్య రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పెట్టుబడిదారులతో శనివారం ఆయన స్థానిక కలెక్టరేట్లో హైబ్రిడ్ మోడ్ లో సమావేశం నిర్వహించారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న బాపట్లలో మీ పెట్టుబడులు పెట్టండి, చట్టబద్ధంగా అన్ని వనరులు మేము కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. దీంతో వేలాది మందికి ఉపాధి లభిస్తుంది, మీకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. మీ పరిశ్రమలు, యూనిట్ల స్థాపనకు డి పి ఆర్ సిద్ధం చేసి ఇవ్వండి అవసరమైన అనుమతులు, భూమి కేటాయిస్తామన్నారు. నిబంధనలు అనుసరించి ఉత్పత్తి రంగాలు, సేవా రంగాలు, వైద్య రంగాలకు అనుబంధంగా ఏ పరిశ్రమలైన నిర్మించుకోవచ్చన్నారు. పరిశ్రమల స్థాపనకు 24 అంశాలతో నూతన విధానాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. తీర ప్రాంతం అభివృద్ధిలో భాగంగా ఈపురుపాలెం జాతీయ రహదారి నుంచి పాండురంగాపురం వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి రూ.500 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. సాంకేతిక కారణాలవల్ల పనులు నిలిచాయని, త్వరలో పనులు మొదలవుతాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ వై.రామకృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి అలి అస్గర్, ఏపీఐఐసి డిప్యూటీ జనరల్ మేనేజర్ మణికుమారి, అనుబంధ శాఖల అధికారులు, వివిధ రంగాల పెట్టుబడిదారులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు రిక్షాల పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్ : స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వేటపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు రిక్షాలను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛరథాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నుంచి చెత్తను సేకరించి, దానికి ప్రతి ఫలంగా కూరగాయలు, పప్పులు వంటి నిత్యావసర వస్తువు లను అందించే సరికొత్త పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఏఎ ంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, ఎంపీడీఓ, ఎమ్మార్వో, ఇతర అధికారులు, వేటపాలెం తెలు గుదేశం పార్టీ మండల అధ్యక్షులు సీతారామాంజనేయులు, మండల గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాపట్ల ఏరియా ఆసుపత్రిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం శనివారం నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అధ్యక్షతన నిర్వహించబడింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రిలో నిత్యావసర మందుల కొరత లేకుండా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోంది. బాపట్ల ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి ధీటుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని అన్నారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని అన్నారు. ప్రజలకు నమ్మకమైన వైద్యం అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జాగ్రత్తగా నిర్వహించాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025 డిశంబర్ నుండి జిల్లా జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం బాపట్ల మండలం పరిధిలోని అప్పికట్ల గ్రామ పంచాయతీ నందు జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ తదితర వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారోని జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025 డిశంబర్ నుండి జిల్లా జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే లో ఎలాంటి పొరపాట్లు కు తవ్వులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా, ఎంపిడిఓ బాబురావు, పంచాయతీ సెక్రటరీ, గ్రామ సర్పంచ్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాబాయ్ అంబేద్కర్ 128వ జయంతి



యద్దనపూడి, మేజర్‌న్యూస్: యద్దనపూడి మండలంలోని అనంతవరం గ్రామ ప్రాథమిక పాఠశాల వద్ద శనివారం మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతిని సాయంత్రం నిర్వహించారు. కార్యక్రమానికి యస్. రాజరావు అధ్యక్షత వహించారు. రమాబాయి అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులు వందేమాతరం గీతం ఆలపించారు. పర్చూరు నియోజకవర్గ యస్. ఆర్. పి సొసైటీ కన్వీనర్ రాము మాట్లాడుతూ మాత రామాభాయి తన భర్త అంబేద్కర్ మాటకు కట్టుబడి తన పిల్లల ప్రాణాలను త్యాగం చేసి భర్త అంబేద్కర్ ను చదివించింది అన్నారు. కార్యక్రమంలో పెద్దలు జె. వై. రాజు, టి. సుబ్బారావు, మహిళలు ప్రేమ మ్మ, పి. జూపల్లి, సౌజన్య, విద్యార్థులు శ్రావ్య, కావ్య, అక్షిత, వర్షిత, సుచరిత పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట మండలంలో జరగబోయే మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పండుగను శాంతియుతంగా, భక్తిపూర్వకంగా నిర్వహించాలని ఎంఆర్ఓ జితేంద్ర సూచించారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.మండల పరిధిలో ఉన్న అన్ని శైవ క్షేత్రాల్లో పండుగ రోజున భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత వంటి అంశాల్లో సంబంధిత శాఖలు సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. పోలీసు శాఖ తరఫున సీఐ మల్లికార్జున, ఎస్ఐ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పండుగ రోజున అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరిస్తామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేస్తామని, అవసరమైతే తాత్కాలిక ట్రాఫిక్ మళ్లింపులు కూడా చేపడతామని వెల్లడించారు. సమావేశంలో మం డలంలోని అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




## గిరాకీలు లేక బోసిపోతున్న దుకాణాలు

పర్చూరు, మేజర్ న్యూస్: గడచిన కొన్ని రోజులు గా గిరాకీ లు లేక దుకాణ ల యజమానులు విల విల లాడిపోతున్నారు ఒకప్పుడు రద్దీగా ఉండే దుకాణాలు. ప్రస్తుత పరిస్థితుల్లో వినియోగదారుడు లేకపోవడంతో రోడ్లు నిర్మానుషంగా దుకాణాలు నిశ్శబ్దంగా మారాయి. వినియోగాదారులు, రాకపోవడంతో వ్యాపారాలు సగానికి సగం పడిపోయాయని. షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిరాణా బట్టల దుకాణాలు మొబైల్ షాపులు సహా అన్ని వ్యాపారాలు. తగ్గిపోవడంతో. అద్దెలు, విద్యుత్ బిల్లులు, ఉద్యోగుల, జీతాలు భరించడం భారమవుతుందని . గిరాకీ లులేక షాపులు నడపడం కష్టంగా మారుతుందని. ఖర్చులు కు తగినట్లు వ్యాపారంలో ఆదాయం లేదని ఇదే పరిస్థితి కొనసాగితే దుకాణాలు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, గిరాకీలు తిరిగి పెరిగి వ్యాపారాలు పుంజుకోవాలని ఆశతోని ప్రతిరోజు దుకాణాలు తెరిసి ఉంచుతున్నామని కానీ భవిష్యత్తుపై అనిశ్చిత నెలకొందని దుకాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## చందోలులో రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో నూతన రహదారి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, తెలుగు యువత అధ్యక్షుడు నిజం, పార్లమెంట్ అధికార ప్రతినిధి సౌపాటి గ్లోరీ యానెట్,గ్రామ పార్టీ అధ్యక్షుడు రజాక్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ బేగ్(దాదా)మరియు కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిశీలకులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: అకడమిక్ మానిటరింగ్ లో భాగంగా జిల్లా పరిశీలకులు,డైట్ సీనియర్ లెక్చరర్ విజయకృష్ణ ఆత్మకూరు హెచ్.పి పాఠశాలను శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శనివా రం నో బ్యాగ్ డే ను తప్పనిసరిగా అమలు చేయాలని విద్యార్థులకు ఆనందకరమైన అభ్యసనానుభవం కోకరి కులర్ యాక్టివిటీస్ ద్వారా బోధించాలని సూచించారు. మానిటరింగ్ లో భాగంగా ఉపాధ్యాయులు,విద్యార్థుల హాజరు,పాఠశాల రికార్డులను హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల ను టీచర్ హ్యాండ్ బుక్స్,స్టూడెంట్ అసెస్మెంట్ బుక్ ల ను తనిఖీ చేశారు.ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల




# వివాదాల్లేని హక్కులు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

## శానంపూడిలో పాసు పుస్తకాల పంపిణీ చేసిన మంత్రి స్వామి, సత్య





సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : భూ వివాదాలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో స్పష్టమైన హక్కును కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం మండల పరిధిలోని శానంపూడి గ్రామంలో మీ భూమి - మీ హక్కు కార్యక్రమం స్వర్ణ గ్రామ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామంలోని 274 మంది రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎక్కువ శాతం మంది ప్రజలు రెవిన్యూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపద్యంలో రెవెన్యూ క్లినిక్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను తీర్చటానికి ప్రభుత్వం దృడ సంకల్పంతో ఉందన్నారు. గత ప్రభుత్వం ప్రజలకి ఇచ్చే ఇళ్ల స్థలాల హద్దు రాళ్ళ మీద కూడా వాళ్ల ఫోటోలు , పేర్లు వేసుకుని కోట్ల ప్రజా ధనం వృథా చేసిందని ఆయన తెలిపారు. ప్రజల పట్టాదారు పాసు పుస్తకాల మీద కూడా వారి ఫోటోలు వేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రాజ ముద్రతో నూతన పట్టా దారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో కొండపి నియోజకవర్గంలో కూడా రెవెన్యూ క్లినిక్ పెడతామని తెలిపారు. శానంపూడి గ్రామంలో త్వరలో 400 కెవి సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనీ ప్రతి ఒక్కరికీ 25 లక్షల వరకు ప్రైవేట్ హాస్పిటల్ లోకూడా వైద్య సదుపాయం ఉచితంగా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాలని పరిస్కరించుకుంటూ ప్రజలకి మేలుచేసేలా ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలకి ఇబ్బంది కలిగించే విదంగా ఉందని మన ప్రభుత్వం వచ్చాక వెంటనే దాన్ని రద్దు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రెవెన్యూ శాఖ లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. పెన్షన్లు కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా 34 వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ నెల 14, 15 తేదీలలో పాకల బీచ్ లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ప్రతి ఒక్కరు కుటుంబంతో హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్, ఎంపిడివో, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ ప్యూరిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మించల బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




జన్మదిన శుభాకాంక్షలు
కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,
నిత్యకృషీవలుడు, మా డైనమిక్ శాసనసభ్యులు
టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు
శ్రీ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో
వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటూ...
డా॥ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు
ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,
శాసనసభ్యులు, కనిగిరి
చికటి వెంకట సుబ్బయ్య
ప్రకాశం జిల్లా టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు

# నేరాలు ,ప్రమాదాలు నివారణకు పాటుపడాలి: డిఎస్పీ



కనిగిరి, మేజర్‌న్యూస్: నేరాలు, రహదారి ప్రమాదాలు నియంత్రణకు పోలీసులు పాటుపడాలని డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యస్వంత్ అన్నారు. శనివారం కనిగిరి సబ్ డివిజన్‌లో పోలీసు అధికారులతో నేర నియంత్రణ సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా డీఎస్పీ పలు అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా యూఐ కేసులను తగ్గించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కేసును సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియమాల అమలులో కఠినంగా వ్యవహరించాలని, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రమాదాలను నివారించేందుకు హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం వంటి అంశాలపై ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి ఆప్స్ పై విస్తృత ప్రచారం చేపట్టి, ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రజా అనుకూల పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించి పోలీసులపై నమ్మకం పెంచాలని డీఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో కనిగిరి ,పామూరు సీఐ లు ఉప్పు శ్రీనివాసులు ,మాకినేని శ్రీనివాసులు ,ఎస్సై లు పాల్గొన్నారు .

# పోలింగ్ బూత్‌ల పటిష్టతే లక్ష్యంగా వర్క్‌షాప్







పొదిలి, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలో పేతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పోలింగ్ బూత్‌ల పటిష్టత అనే అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి పార్టీ ముఖ్య నాయకులు మరియు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నియోజకవర్గ పరిశీలకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ నేతృత్వంలో కనిగిరి బృందం ఈ వర్క్‌షాప్‌లో పాల్గొంది. బూత్ స్థాయి కమిటీల నియామకం, ఓటర్ల జాబితా పరిశీలన మరియు ఓటర్లతో నిరంతరం సమన్వయం చేసుకోవడంపై పార్టీ అధిష్టానం ఈ సందర్భంగా పలు సూచనలు చేసింది. ప్రతి పోలింగ్ బూత్ వద్ద పార్టీ పట్టు సాధించడమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు గునుపూడి మాధవి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి , మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలానీ భాషా తదితరులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా పొందిన సూచనలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, కనిగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# ఈ పంట నమోదు

పెద్ద దోర్నాల మేజర్‌న్యూస్: దోర్నాల మండలంలోని ఎగువ చెర్లోపల్లి గ్రామం లో ఈ పంట నమోదు ను మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ కాలంలో సాగు చేసిన పంటలు అన్నిటిని గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పంట నమోదు 20.02.2026 వ తేది లోపు ప్రతి ల్యాండ్ పార్సిల్ ను తనిఖీ చేసి ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతు అప్ ద్వారా కూడా తన యొక్క ఫోన్ ద్వారా కూడా ఈ పంట నమోదు చేసుకోవచ్చని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు విశిష్ట నమోదు సంఖ్య ను నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతు విశిష్ట నమోదు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పిఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ పథకం నగదు జమ అవుతుందని రైతులకు తెలియజేయడం జరిగింది. కావున ఏపీఎఫ్ఆర్ చేసుకొని రైతులు ఈ నెల 15 వ తేది లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏ శివనాయక్, రైతులు పాల్గొన్నారు.

# పంచాంగాలు వితరణ

ఒంగోలు కల్చరల్ ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్: శ్రీసీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం పంచాంగముల వితరణ కార్యక్రమం జరిగింది. ప్రకాశం జిల్లా కొండేపి మండలం కట్టవారిపాలెం గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీసీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ పరాశరం శ్రీధర్ ఆచార్యులు ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకులకు మరియు వేద పురోహితులకు శ్రీ పరాభవ నామ సంవత్సర రెండు రకముల పంచాంగాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పరాశరం శ్రీధర్ ఆచార్యులు మాట్లాడుతూ విదేశాలలో ఉంటున్నప్పటికీ స్వదేశంపై, స్వధర్మంపై మమకారంతో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతులు అర్చకులకు, పురోహితులకు ఎంతగానో ఉపయోగకరమైన శ్రీశైల ఆస్థాన సిద్ధాంతి బుట్టే వారి, తిరుమల తిరుపతి దేవస్థానముల ఆస్థాన పంచాంగకర్త రేలంగి తంగిరాల వారి పంచాంగములను అందజేయడం సంతోషకరమన్నారు. దాతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.సంస్థ ద్వారా మరెన్నో సత్కార్యాలు చేయాలని దేవస్థానం అర్చకుడిగా వారిని అభినందిస్తున్న అని తెలిపారు.



# ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు మంజూరు చేయించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి మేజర్ న్యూస్. దర్శి ప్రభుత్వ వైద్యశాలను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిగతం లో సందర్శించిన ప్పుడు హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్స్ ఈ హాస్పటల్ నందు మార్చురీ గది లేక ఇబ్బంది పడుతున్నామని డాక్టర్ లక్ష్మీ దృష్టికి తీసుకెళ్లారు.. ఒక డాక్టర్ గా అక్కడ పరిస్థితులను ఆమె చూసి మానవత్వంతో చెలించి డెడ్ బాడికి గౌరవం ఉండే విదంగా శవపరీక్ష నిర్వహించుటకు ఒక రూమ్ ఉండాలని రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ని, కలెక్టర్ ని సంప్రదించి దాదాపు 30 లక్షల రూపాయలతో నూతన భవనానికి నిధులు మంజూరు చేయించారు. శనివారం మార్చురీ గది హాస్పిటల్ లో ఎక్కడ నిర్మాణం చేపడితే బాగుంటుంది అని సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్ తోటి సంప్రదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, హాస్పిటల్ సూపరింటెంట్ ఆనంద్, సంగ సేవకులు జి వి రత్నం, మున్సిపల్ వైస్ చైర్మన్ తలారి కోటయ్య, క్లస్టర్ ఇంచార్జ్ నారపుశెట్టి మధు, ఊరిబిండి మధు, బెల్లా శ్రీను స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేత: రసూల్

వెలిగండ్ల మేజర్ న్యూస్ మండల కేంద్రమైన వెలిగండ్లలో మాత్రమే ఆదివారం విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ రసూల్ తెలిపారు. పట్టణంలోని తాడివారిపెల్లి, ఇందిరా కాలనీ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని అన్నారు.ఉదయం 8 గం నుండి మధ్యాహ్నం 12 వరకు లైన్‌ల కింది చెట్లు తొలగింపు కార్యక్రమం ఉంటుందని అన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఏపీఎంకు వివోఏల సమ్మె నోటీస్



పంగులూరు, మేజర్‌న్యూస్: ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెలో తాము పాల్గొంటున్నామని, ఆరోజు విధులలో ఉండమని పంగులూరు మండలం వివోఏలు ఏపిఎం కోటేశ్వరరావుకు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వివో ఏలు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మికులు హక్కుల కోసం సమ్మె చేస్తున్నారని ఆ సమ్మెలో భాగంగా తాము కూడా పాల్గొంటామని పేర్కొన్నారు. వివో ఏ లకు కనీస వేతనం ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, వివో ఏ లకు రెండేళ్లుగా రావాల్సిన బకాయిలను, ఇన్సెంటివ్లను చెల్లించాలని, ప్రభుత్వం వివో ఏ లందరికీ మొబైల్ ఫోను సిమ్ కార్డు ఇవ్వడంతో పాటు, రీఛార్జ్ కూడా చేయాలని, మహిళా మార్టలో పొదుపు మహిళల పెట్టుబడిని తిరిగి ఇవ్వాలని, స్వావలంబన క్రింద తీసుకున్న అమౌంట్ను చెల్లించాలని, వివో ఎల్ అందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ, సమ్మె నోటీసును ఏపీఎం కోటేశ్వరరావుకు అందజేశారు.

# అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు

## బాలకార్మికులను నియమిస్తే కఠిన చర్యలు



పొదిలి, మేజర్‌న్యూస్;పట్టణంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ధ్యేయంగా కనిగిరి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ భూపాల్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన హోటళ్లు, రెస్టారెంట్లు మరియు పలు వ్యాపార సంస్థల్లో ఆయన పర్యటించి, కార్మిక చట్టాల అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన హోటళ్లు, దుకాణాల్లో చిన్నపిల్లలతో పనులు చేయిస్తున్నారా అనే అంశంపై క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం యజమానులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి బాలకార్మికులతో పనులు చేయిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యాపార యజమానులు కేవలం లాభాలకే ప్రాధాన్యత ఇవ్వకుండా, సామాజిక బాధ్యతతో మెలగాలని, పిల్లలను బడికి పంపేలా ప్రోత్సహించాలని కోరారు.బాలకార్మిక రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ చేతులు కలపాలని, ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీలతో పట్టణంలోని వ్యాపార వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. బాలల భవిష్యత్తును కాపాడేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారి భూపాల్ పేర్కొన్నారు.

# స్వర్ణకమల చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళు లర్పించిన రాష్ట్ర మానిటింగ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల

జరుగుమల్లి మేజర్ న్యూస్ మండల పరిధిలోని నందనవనం గ్రామానికి చెందిన స్వర్ణకమల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది శనివారం దశ దిశ కార్యక్రమంకు రాష్ట్ర మాణిటింగ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా పాల్గొని స్వర్ణకమల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.



# 14, 15 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహణ

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో పాకల బీచ్ ఫెస్టివల్ ను ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం ఒంగోలు కలెక్టరేట్‌లో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ శ్రీ పి. రాజాబాబు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్యనారాయణ, ఏపి టూరిజం డెవెలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ లతో ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా తో మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో బీచ్ టూరిజంలో పాకల బీచ్ ప్రసిద్ధిగాంచిందన్నారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన బీచ్‌లలో పాకల బీచ్ ఒకటని, గతంలో ఈ పాకల బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా సందర్శకులకు ఆహ్లాదం వివిధ రకాల సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, లేజర్ షోతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను, ఫుడ్‌కోర్టులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 8వ తేదీన పాకల బీచ్ నందు బీచ్ క్లీనింగ్ కార్యక్రమంతో పాటు ఎవి రిలీజ్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కూడా పాల్గొంటారు. అలాగే 9తేదీన ఒంగోలులో ఒంగోలు శాసన సభ్యుల ఆధ్వర్యంలో కర్టన్ రైజర్ కార్యక్రమం, 10వ తేదీన కందుకూరు, కనిగిరి, పొదిలిలలో 2 కే రన్ కార్యక్రమం, 14వ తేదీన బీచ్ ఫెస్టివల్ ను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి మంత్రులు, ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరౌతారని తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే పాకల బీచ్ ఫెస్టివల్ కు ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ బీచ్ ఫెస్టివల్ కు సుమారు లక్ష మంది సందర్శకులు వచ్చే అవకాసం ఉందని, సందర్శకులు సౌకర్యం కోసం అన్ని డిపోల నుండి బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ప్రజల గుండె చప్పుడు

- కనిగిరి అభివృద్ధికి ఉగ్ర బలమైన భరోసా
- ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని పువ్వాడి వెంకటేశ్వర్లు ఆకాంక్ష





పామూరు, మేజర్ న్యూస్ : కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలో టిడిపి శ్రేణుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి నిత్యం పోరాడుతున్న డాక్టర్ ఉగ్రకు ఆయుష్షు, ఆరోగ్యం, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాసేవే డాక్టర్ ఉగ్ర జీవన విధానం అని సమస్య వినగానే స్పందించే నాయకత్వం ఆయనదన్నారు. కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దృష్టి, ధైర్యం డాక్టర్ ఉగ్రకే ఉందన్నారు. ఉగ్ర నాయకత్వం పార్టీకి బలమైన దిక్సూచి అని ఆయన మార్గదర్శకత్వంలో టిడిపి శ్రేణులు మరింత సమిష్టిగా ముందుకు సాగుతారన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏలూరి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, పువ్వాడి రామకృష్ణ, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్, మార్నేని రామకృష్ణ, గోడుగులూరి కిరణ్, షేక్ గౌస్ బాషా, రేగలగడ్డ కోటయ్య, మోరుబోయిన నరసింహారావు, దయిండే శివశంకర్, కల్లూరి తిరుపతయ్య, ఆరెకొండ హరిప్రసాద్, ఆవుల రమణమ్మ, చీమలదిన్నె రవీంద్రబాబు, కొంపల్లి వెంకట రాజేంద్ర తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ, "ప్రజాసేవే డా. ఉగ్ర జీవన విధానం. సమస్య వినగానే స్పందించే నాయకత్వం ఆయనది. కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే దృష్టి, ధైర్యం డా. ఉగ్రకే ఉంది" అని పేర్కొన్నారు. ముఖ్యంగా మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "డా. ఉగ్ర నాయకత్వం పార్టీకి బలమైన దిక్సూచి. ఆయన మార్గదర్శకత్వంలో టిడిపి శ్రేణులు మరింత సమిష్టిగా ముందుకు సాగుతాయి. కనిగిరి అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి మేమంతా ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం" అని స్పష్టం చేశారు.డా. ఉగ్ర జన్మదినం సందర్భంగా మండలంలో టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం పార్టీ ఐక్యతను చాటిందని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా పనిచేస్తామని నేతలు తెలిపారు.

# గ్రామీణ పేదలంతా 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**కంకణాల ఆంజనేయులు పిలుపు**



కొండెపి మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో ముంచుతున్న మోదీ ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో గ్రామీణ పేదలంతా పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. మండలంలోని అనకర్లపూడి, నెన్నూరుపాడు, మూగ చింతల, చవటపాలెం, పెట్లూరు, తాటాకుల పాలెం, పోలిరెడ్డి పాలెం, మొక్కోడి పాలెం, కొండెపి తదితర గ్రామాలలో శనివారం సమ్మె ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు అనేక ప్రాంతాల్లో పొగాకు బ్యారీల వద్ద పనిచేస్తున్న రైతు కూలీలతో మాట్లాడారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన మోడీ రైతుల ఆత్మహత్యలు రెట్టింపు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి కాపాడతానని చెప్పి మరింత సంక్షోభంలోకి నడుతున్నారని అన్నారు. గత బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేటాయించిన 37 వేల కోట్లు నిధులు పక్కదారి పట్టించారని అన్నారు. గ్రామీణ అభివృద్ధికి 58 వేల కోట్లు, సాంఘిక సంక్షేమానికి పదివేల కోట్లు కేటాయించి ఖర్చు చేయలేదని అన్నారు. అందువలనే యూరియా దొరకక గడిచిన సీజన్లో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసని అన్నారు. ఈ బడ్జెట్లో ఎరువులు సబ్సిడీ 16 వేల కోట్లు తగ్గించారని అన్నారు. కనీస మద్దతు ధరల చట్టం కోసం ఈ బడ్జెట్‌లో ఎటువంటి ప్రతిపాదనలు కనపడలేదని అన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, అధికధరలు, గ్రామీణ అభివృద్ధి లాంటి అంశాలను కేంద్ర ప్రభుత్వం అను మాత్రం కూడా పట్టించు కోవట్లేదని అన్నారు. గ్రామీణ ప్రాంత పేదలకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి పేదల పొట్టగొట్టె వి బి జి రామ్ జి కొత్త చట్టం తెచ్చిందని అన్నారు. కార్మిక వర్గం పోరాటాలతో సాధించుకున్న 29 చట్టాలను 4 కోడ్లుగా కుదించారని అన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.



# పామూరులో డాక్టర్ మల్లికార్జునరెడ్డి సేవాబాట

- ప్రతి శనివారం పోలీస్‌స్టేషన్ వద్ద భోజనం పంపిణీ
- యువ సముద్రం ఫౌండేషన్,నెక్స్‌జెన్ రోబోటిక్స్ సహకారం
- అన్నదానాన్ని ప్రారంభించిన డాక్టర్ మల్లికార్జునరెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: సమాజంలో మాటలకే పరిమితమయ్యే సేవలు ఎన్నో కానీ చేతల్లో కనిపించే సేవలు అరుదు. అలాంటి అరుదైన సేవను పామూరులో నిశ్శబ్దంగా కొనసాగిస్తూ పేదల ఆకలిని తీరుస్తున్న వ్యక్తిగా డాక్టర్ పి.మల్లికార్జున రెడ్డి నిలుస్తున్నారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం నిర్వహించిన భోజన పంపిణీ కార్యక్రమం దినసరి కూలీలు, ఉపాధి కోల్పోయిన కుటుంబాలు, నిరాశ్రయులకు పెద్ద ఊరటనిచ్చింది. రవణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీస్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో యువ సముద్రం ఫౌండేషన్, నెక్స్‌జెన్ రోబోటిక్స్ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రోజంతా శ్రమించిన తర్వాత కూడా కడుపు నిండకుండా నిద్రపోయే వాళ్లు మన చుట్టూనే ఉన్నారని వారికి భోజనం అందించగలిగితే అదే నాకు నిజమైన సంతోషం అన్నారు. ఆకలి లేని పామూరు లక్ష్యంగా ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకూ భోజన పంపిణీని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఇది ఒకరోజు కార్యక్రమం కాదని తన జీవితంలో భాగంగా మారిన సేవ అన్నారు. ఎలాంటి ప్రచారం లేకుండా లాభాపేక్షకు తావులేకుండా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చికిత్సతో పాటు ప్రజల ఆకలి అనే సమస్యపై నేరుగా స్పందిస్తూ ముందుకు వచ్చిన వైద్యుడిగా డాక్టర్ మల్లికార్జున రెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యువ సముద్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి. మాధవ రెడ్డి, నిర్వాహక బృందం డాక్టర్ మల్లికార్జున రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డిఎస్పీని కలిసిన ఈవో నరసింహబాబు



సీఎస్‌పురం, మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం మిట్ట పాలెం శ్రీనారా యణస్వామి దేవస్థానం అత్యంత వైభవంగా నిర్వహించ నున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల సందర్భంగా శాంతిభద్రత లకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఈనెల 10వతేది మంగళవారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నిశాఖలను సమన్వయం చేసి కోఆర్డినేషన్ మీటింగ్ గురించి లేఖను కనిగిరి డిఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్‌కు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు అందజేశారు.

## ఎస్బిఐ బ్యాంక్ వ్యక్తిగత ప్రమాద భీమా పాలసీ

**బాపట్ల మెయిన్ బ్రాంచ్ మేనేజర్ వి.ఆనంద్‌బాబు వెల్లడి**

బాపట్ల మేజర్‌న్యూస్: కార్మికులకు, కష్టజీవుల కుటుంబాలకు ఎస్బిఐ భీమ పాలసీ కష్ట కాలంలో భరోసాను కల్పిస్తుందని బాపట్ల ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ వద్ద ఆనంద్ బాబు పేర్కొన్నారు. శనివారం పేద ప్రజలకు అందుబాటులో ఉన్న భీమ పాలసీని గురించి ప్రచురణలో లేనందువలన నిరుపేద కుటుంబాలు, కార్మికులు, కష్టజీవులు కు ఆపద సమయాలలో ఎవరైనా సహాయం చేస్తారా అని సహాయం చేసే వారి కొరకు ఎదురు చూడకుండా, తక్కువ ధరలతోనే పూర్తి బాధ్యత భీమా పాలసీ ఎస్బిఐలో ఉందని విషయమును ఎస్బిఐ మేనేజర్ వెల్లడించారు.సంవత్సరానికి కేవలం 2000/-రూ.లుతో,రోజుకు కేవలం 6/- రూపాయలతో 40,00,000/- లక్షల ప్రమాద భీమా మనకు అండగా ఉంటుందని మేనేజర్ ఆనందబాబు తెలియజేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదం వల్ల కానీ, కరెంటు షాక్ వల్ల కానీ,వరదల వల్ల కానీ,భూకంపం వల్ల కానీ,పాము కాటు వల్ల కానీ,తేలు కాటు వల్ల కానీ, పాలసీ దారునికి ప్రమాదం సంభవిస్తే, నామినీకి 40,00,000 భీమా నగదు పొందగలరని వి.ఆనంద్‌బాబు చీఫ్ మేనేజర్, ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ బాపట్ల వారు తెలియజేశారు. ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ బాపట్ల మెయిన్ బ్రాంచ్ మేనేజర్ వద్ద ఆనంద్ బాబు ప్రజలను, ఖాతాదారులను, పాలసీదారులను కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

